RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

రిపోర్టర్లు కావలెను

MSG మన సాక్షి గొంతుక

మన సాక్షి గొంతుక పేపర్ & ఛానెల్ లో రెండు తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గాలకు రిపోర్టర్లు కావలెను.

అనుభవం ఉండి సమస్యల పక్షాన నిలబడే వారికి ప్రాధాన్యత

మన సాక్షి గొంతుక CONTACT 7095686969 9676333440

తెలంగాణ / ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :01 సంచిక :01 పేజీలు : 6 ఆదివారం 25 మే 2025

# మూడు జోన్లు గా తెలంగాణ విభజన






మన సాక్షి గొంతుక డెస్క్ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన ఢిల్లీలో జరిగిన నీతి ఆయోగ్ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగించారు. తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ గురించి వివరించారు.తెలంగాణ రాష్ట్రం మొత్తాన్ని మూడు జోన్లుగా విభజించి మాస్టర్ ప్లాన్ రూపొందిస్తున్నామని, తెలంగాణను కోర్ అర్బన్, సెమీ అర్బన్, రూరల్ తెలంగాణగా విభజించి వృద్ధి సాధిస్తామన్నారు. తెలంగాణలో కోర్ అర్బన్, సెమీ అర్బన్, రూరల్ విభాగాల్లో మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్ట్, మెట్రో రైల్ సెకండ్ ఫేజ్, ఫ్యూచర్ సిటీ నిర్మాణం, మాన్యూఫాక్చరింగ్ హబ్, అగ్రిబేస్డ్ పరిశ్రములు ఏర్పాటు చేస్తామన్నారు.సబర్మతీ రివర్ ఫ్రంట్, గంగా పునరుద్ధరణ ప్రాజెక్ట్ మాదిరిగా తెలంగాణలో మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టును అభివృద్ధి చేయాలనే ఆలోచన ఉందని, మెట్రో సెకండ్ ఫేజ్, రీజనల్ రింగ్ రోడ్డు ప్రాజెక్టులు ప్రస్తుతం డీపీఆర్ ల స్టేజ్ లో ఉన్నాయని రేవంత్ వివరించారు. హైదరాబాద్‌ను డేటా సెంటర్ హబ్‌గా మార్చాలనే లక్ష్యం పెట్టుకున్నట్లు చెప్పారు.వికసిత భారత్ లక్ష్య సాధన తమ ఆశయమని, అందులో తెలంగాణ కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షిస్తోన్నట్లు రేవంత్ పేర్కొన్నారు. నేషన్ ఫస్ట్- పీపుల్ ఫస్ట్ అనే ప్రాధాన్యతతో ముందుకు వెళుతున్నామని, కేంద్రం సహాయ సహకారం మద్దతు లేకుండా తెలంగాణ రైజింగ్ విజన్ అమలు చేయలేమని, రాష్ట్ర సమగ్రాభివృద్ధికి సహకరించాలని కోరారు. వికసిత భారత్ లక్ష్య సాధనలో తెలంగాణ మొదటి వరుసలో ఉంటుందని మాట ఇస్తున్నానని చెప్పారు.

## ఈ నెల 29 వరకు అతిభారీ వర్షాలు..





మన సాక్షి గొంతుక డెస్క్ తెలంగాణ రాష్ట్రంలో వాతావరణంలో భిన్నమైన మార్పులు చోటుచేసుకుంటున్నాయి. కొద్దసేపులు ఎండలు, ఆ కాసేపటికే వర్షాలు దంచికొడుతున్నాయి. ఈ క్రమంలోనే హైదరాబాద్ వాతావరణ శాఖ ముఖ్యమైన అప్డేట్ ఇచ్చింది.నెల 27న కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, నాగర్ కర్నూల్, వనపర్తి జిల్లాల్లో భారీ వర్షాలు పడుతాయని వాతావరణ శాఖ తెలిపింది. ఈ నెల 28న ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో భారీ వర్షాలు పడే ఛాన్స్ ఉందని చెప్పింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఐఎండీ ఎల్లో అలెర్ట్‌ని జారీ చేసింది. ఈ నెల 29న కూడా రాష్ట్ర వ్యాప్తంగా అక్కడక్కడా భారీ వర్షాలు పడుతాయని వాతావరణ శాఖ తెలిపింది.

## మీ ధైర్యానికి సెల్యూట్..



మన సాక్షి గొంతుక డెస్క్ జమ్మూ కాశ్మీర్ లోని పూంచ్ లో పర్యటించారు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ. పాకిస్తాన్ దళాలు జరిపిన సరిహద్దు కాల్పుల్లో ప్రభావితమైన కుటుంబాలను ఆయన కలిశారు.భారత్ ఆపరేషన్ సిందూర్ తర్వాత పాకిస్తాన్ జరిపిన దాడుల్లో పూంచ్ ప్రాంతంలోని ప్రజలు ఎక్కువగా ప్రభావితమైన సంగతి తెలిసిందే. పాక్ జరిపిన దాడుల్లో 25 మంది పౌరులు చనిపోయారు. అనేక ఇళ్లు దెబ్బతిన్నాయి. ఈ క్రమంలో బాధిత కుటుంబాలను కలుసుకునేందుకు రాహుల్ అక్కడ పర్యటించారు.

## జూన్ 2నుంచి రిజిస్ట్రేషన్లకు స్లాట్ బుకింగ్



మన సాక్షి గొంతుక డెస్క్ స్టాంప్స్, రిజిస్ట్రేషన్ శాఖలో చేపట్టిన స్లాట్ బుకింగ్ విధానాన్ని జూన్ 2వ తేదీ నుంచి రాష్ట్రంలోని అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అమలు చేస్తున్నట్లు రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. స్లాట్ బుకింగ్ విధానంపై శనివారం మంత్రి గారు అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ ప్రజల సమయాన్ని ఆదా చేసేందుకు, రిజిస్ట్రేషన్ ప్రక్రియను మరింత వేగవంతం చేసేందుకు స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖలో కీలక సంస్కరణలకు స్వీకారం చుట్టామని తెలిపారు.ఆస్తుల క్రయ విక్రయదారులకు పారదర్శకంగా అవినీతి రహితంగా సమయం ఆదా అయ్యేలా మెరుగైన సేవలు అందించేందుకు ప్రయోగాత్మకంగా మొదటి దశలో ఏప్రిల్ 10వ తేదీన 22 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ విధానాన్ని ప్రవేశపెట్టామని, ఇక్కడ మంచి ఫలితాలు రావడంతో ఈనెల 12వ తేదీ నుంచి 25 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అమలు చేస్తున్నామన్నారు.

# ఆ భవనం తెలంగాణకే:

## ఆస్తుల అప్పగింతలో ఏపీ కీలక నిర్ణయం!




మన సాక్షి గొంతుక డెస్క్ శుక్రవారం మధ్యాహ్నం 3 గంటల సమయంలో హైదరాబాద్‌లోని ఎర్రమంజిల్‌లో ఉన్న పౌరసరఫరాలశాఖ భవన్‌లో తెలంగాణ, ఏపీ మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, నాదెండ్ల మనోహర్ ఆస్తుల పంపకానికి సంబంధించి.. ఇరు రాష్ట్రాల మధ్య ఇచ్చిపుచ్చుకునే అంశాలకు సంబంధించి భేటీ అయ్యారు. ఈ క్రమంలో 25 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న ఉమ్మడి ఏపీ పౌరసరఫరాల భవన్‌ను పూర్తిగా తెలంగాణకు అప్పగించేందుకు ఏపీ తరపున మంత్రి నాదెండ్ల అంగీకరించారు. అయితే.. దీనికి ప్రతిగా తెలంగాణ టెక్నాలజీ సాయం తమకు అందిస్తుందని ఆయన వెల్లడించారు.వాస్తవానికి ఆస్తుల విభజన ప్రకారం.. 25 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న ఉమ్మడి ఏపీ పౌరసరఫరాల భవన్‌లో సగం వాటా ఏపీకి చెందుతుంది. దీనిపై గతంలోనే ఏకాభిప్రాయానికి రావాలని ఇరు రాష్ట్రాలు ప్రయత్నించాయి. కానీ.. ముందడుగు పడలేదు. దీనిని తమకు ఇచ్చేయాలని కేసీఆర్ హయాంలోనే డిమాండ్ వినిపించింది. 'ఎక్కడి ఆస్తులు అక్కడికే చెందుతాయి' అని అప్పట్లో సీఎం కేసీఆర్ వాదన తెరమీదికి తెచ్చారు. దీనిపై ఏపీ అప్పట్లో ఒప్పుకోలేదు. ఇక, అప్పటి నుంచి వివాదంగానే ఉన్న ఈ విషయంలో తాజాగా కీలక నిర్ణయం తీసుకుని సదరు భవనాన్ని పూర్తిగా తెలంగాణకే అప్పగించేలా ఒప్పందం చేసుకున్నారు.

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# మావోయిస్టులు అడవిలో ఉండి సాధిస్తుంది ఏమిటి..?

## వారి వల్ల సమాజంలో ఎటువంటి ప్రభావం ఉంది..?

**మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్**



మన సాక్షి గొంతుక మే 24 హైదరాబాద్ చిన్న ఆలోచన చాలు కదా! మావోయిస్టుల ప్రభావం లేకపోతే కేంద్ర ప్రభుత్వం ఎందుకు వారిని ఇంత సిరియస్ గా తీసుకుంది, వారిపై యుద్ధాన్ని ప్రకటించింది?మావోయిస్టులు అభివృద్ధిని అడ్డుకుంటున్నారు?జనజీవనం అధికంగా ఉన్న పట్టణాల్లో విద్యా, వైద్య రొడ్లు సరిగా లేవు అటువంటిది ఎటువంటి జనజీవనం లేని అడవిలో ప్రభుత్వం రొడ్డు మార్గం వేస్తుందంటే మీలో ఏ ఒక్కరికైనా ఏ చిన్న సందేహం వచ్చిన సమాధానం దొరుకుతుంది.ప్రభుత్వాల దృష్టిలో అభివృద్ధి అంటే ఏమిటో మీకు తెలియనిది కాదు. 31 మార్చి 2019 తేదీలో అనుకుంటాను ప్రొఫెసర్ జయధీర్ తిరుమలరావు గారి "తొవ్వ ముచ్చట్లు" పుస్తకావిష్కరణ సభ ఆర్టీసీ క్రాస్ రోడ్లో జరిగింది. ఆ సభకు ముఖ్య అతిథిగా హైకోర్టు జడ్జి వచ్చారు. తాను మాట్లాడుతూ తాను కర్నాటక హైకోర్టు జడ్జిగా పనిచేస్తున్నప్పుడు మావోయిస్టులు అక్కడ కలెక్టర్ ను కిడ్నాప్ చేసి, కొన్ని డిమాండ్లను ప్రభుత్వం ముందు ఉంచారు.అప్పుడు నేను అనుకున్నాను వారి నాయకుల విడుదలనో, లేక వారి వ్యక్తిగత అవసరాలనో డిమాండ్ చేస్తారని అనుకున్నాను.వారి డిమాండ్లను విన్నాక నాకు చాలా ఆశ్చర్యం వేసింది.వాళ్ళు అడిగింది ఆదివాసీ ప్రజలు కనీస అవసరాలకు నోచుకోక మూడు పదుల వయసులో మరణిస్తున్నారు. వారికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, విద్యా, ప్రయాణ సౌకర్యాలు వంటివి అందించాలని సూచించారు. ప్రభుత్వాల ప్రాథమిక బాధ్యతలను వారు అడగడం పట్ల వారికి ప్రజలపై ఉన్న ప్రేమ, చిత్తశుద్ధితో వారి పట్ల నా అభిప్రాయం మార్చుకున్నాను అన్నారు. ఒక హైకోర్టు జడ్జి ఇంత వివరంగా మావోయిస్టు పార్టీ గురించి ఆలోచన చేసి తన ఆలోచన తప్పు వారు చేసేది సమాజ సేవ సమాజం పట్ల వారికున్న అంకితభావం గర్వించదగినది అని అనుకున్నాను అన్నారు. దీనిని బట్టి అభివృద్ధి నిరోధకులు ఎవరు అభివృద్ధిని అడ్డుకుంటున్నది ఎవరు మేధావి వర్గం ప్రభుత్వ అధికారులు ప్రభుత్వ పెద్దలు ఆలోచన చేయాలి.నలభై సంవత్సరాలు ఇంటికి రాని నంబాళ్ళ కేశవ రావు...అడవిలో ఎవరి కోసం పోరాటం చేశారు...?దండకారణ్యంలో అత్యున్నత సాయిధ పోరాట శిఖరం ధ్వంసమయింది. అది తమ బలగాలు సాధించిన అసాధారణ విజయమని సాక్షాత్తు దేశ ప్రధాని, హోం మంత్రి ప్రకటించారు. ధ్వంసం చేసిన ఆ శిఖరం పేరు నంబాళ్ల కేశవరావు. మారు పేర్లు ఎన్నెన్నో! మారు వేషాలు లేనివాడు. 70 ఏళ్ల జీవితంలో, 45 ఏళ్లు నమ్మిన సిద్ధాంతం కోసం అజ్ఞాతంలోనే బతికినవాడు. మావోయిస్టు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి కావడంవల్ల, ఆ స్థాయి నాయకుడు గతంలో, ఇలా చనిపోలేదు గనుక, దేశాధినేత గర్వంగా చెప్పుకున్నారు. ఇది, ఒక విధంగా కేశవరావు జీవిత విలువను పెంచింది. 2026 మార్చి నాటికి మావోయిస్టు పార్టీని పూర్తిగా తుడిచిపెట్టడమే ధ్యేయంగా, కేంద్ర ప్రభుత్వం 'ఆపరేషన్' ప్రారంభించింది. ఎదురు కాల్పుల పేరుతో పెద్ద సంఖ్యలో మావోయిస్టులను చంపేస్తుంది. వారి వ్యూహం ప్రకారం కేశవరావును చంపడం ఘనవిజయమే! అగ్రనాయకుడని హతమార్చిన తర్వాత, పార్టీ ఇక బతకలేదన్న భావన కేంద్ర ప్రభుత్వానికి ఉంది.అరకు అడవుల నుంచి ప్రారంభమైన కేశవరావు సాయుధ పోరాట జీవితం అబూజ్ ఘడ్‌తో ముగిసింది. నిజానికి, కేశవరావు ఎన్‌కౌంటర్‌లో చనిపోయే సాదాసీదా నాయకుడు కాదు. అతడికి మూడంచెల భద్రతా వ్యవస్థ ఉంటుంది. అతడు యుద్ధ వ్యూహకర్త. మిలిటరీ ఎత్తుగడల్లో ఆరితేరినవాడు.సంచలనాలను సృష్టించిన దాడులకు రూపకర్త. అజ్ఞాతంగా ఎలా జీవించాలో, ఉద్యమ నాయకులకు పాఠాలుగా చెప్పినవాడు. పార్టీ రెగ్యులర్ దళాలకు సైతం ఎక్కువగా కనిపించేవాడు కాదు. అనేక రాష్ట్రాల అడవులను అధ్యయనం చేసినవాడు. దళాలకు కొత్తదారులను చూపించినవాడు. శ్రీకాకుళం జిల్లా, కోటబొమ్మాలి మండలంలోని జియ్యన్నపేటలో 1955లో జన్మించినా, ఇంటర్మీడియట్ వరకు ఈ జిల్లాలోనే చదువుకున్నా, 1968– 70 మధ్య జరిగిన శ్రీకాకుళం గిరిజన, రైతాంగ సాయుధ పోరాట ప్రభావానికి లోను కాలేదు. చదువు, కబడ్డీ, వాలీబాల్ తప్ప మరొక ధ్యాస లేనివాడు. తండ్రి టీచర్. కేశవరావు పుట్టిన తర్వాత కొన్నాళ్లకు తల్లి చనిపోయింది.తండ్రి మరో పెళ్లి చేసుకున్నాడు. బిటెక్ చదవడానికి వరంగల్ వెళ్లిన తర్వాత, రాడికల్ విద్యార్థి సంఘం పరిచయమైంది. కొండపల్లి సీతారామయ్య, కెజి సత్యమూర్తిలతో సంబంధాలు ఏర్పడ్డాయి. అక్కడ ఎబివిపి విద్యార్థి సంఘంతో ఒక గొడవ జరిగి, ఒక విద్యార్థి మరణించినప్పుడు, ఆ కేసులో తొలి నిందితుడిగా, తొలిసారి అరెస్టు అయ్యారు. ఆ తరువాత ఆయన ఏనాడూ, పోలీసులకు దొరకలేదు. ఎంటెక్ చదువుతూ, మధ్యలోనే మానేసి, పీపుల్స్ వార్ ఏర్పాటైన రోజుల్లో, ఆ ప్రక్రియలో భాగస్వాములయ్యారు. సహజమైన ఉద్వేగం, ఇంజనీరింగ్ విజ్ఞానం కలబోసి ఆయుధాల తయారీలో నిపుణుడయ్యాడు. తొలిసారిగా, అరకు అడవుల్లోకి పార్టీ నాయకత్వం అతన్ని పంపించింది. అవి, కొత్తగా సాయుధ దళాలు ఏర్పడుతున్న రోజులు. బొబ్బిలికి చెందిన గంటి రమేష్ ఒక దళానికి నేతృత్వం వహించేవాడు. అతడు కూడా ఇంజనీరింగ్ విద్యార్థి. సంప్రదాయ బ్రాహ్మణ కుటుంబీకుడు.ఆ రోజుల్లోనే, కేశవరావు సొంత ఊరు వచ్చి, తన వాటా ఆస్తి కోసం తండ్రిని అడిగాడు. అది ఇస్తే పేదలకు పంచి వెళ్లిపోతానని చెప్పాడు. పిల్లల చదువులకే ఆస్తి ఖర్చుయిపోయిందని, ఇవ్వడానికి ఏమీ లేదని తండ్రి చెప్పేసాడు. కేశవరావు తన ఇంటికి రావడం అదే చివరిసారి. పెళ్లి పట్ల ఆసక్తి లేకుండా, పార్టీ గెరిల్లా దాడుల వ్యూహాల పట్ల నిరంతరం ఆలోచించడం అతనికి ఒక వ్యసనం అయింది. శ్రీలంకలోని ఎల్‌టిటి ఇ నిపుణలతో, బస్తరులో ఒక శిక్షణా శిబిరానికి ఆయన్ని పార్టీ ఎంపిక చేసింది. పేలుడు పదార్థాల తయారీ నుంచి, వాటిని అమర్చి, పేల్చే ప్రక్రియను నేర్చుకొని, తన సొంత జ్ఞానంతో మరింత మెరుగుపరచుకొని, పార్టీలో మిలిటరీ కమాండరింగ్ విభాగాన్ని ఏర్పాటు చేసి, కొన్నాళ్లకు దానికి అతడే నాయకత్వం వహించాడు. అనేక రాష్ట్రాల్లో, అనేక సంచలనమైన దాడులకు అతడే రూపశిల్పి. పార్టీ నాయకత్వం పట్ల అతనికి ఆసక్తి లేకపోయినా, ముప్పాళ్ళ లక్ష్మణరావు (గణపతి) రాజీనామా తరువాత, పార్టీ జాతీయ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఆ బాధ్యతలకు ముందే, కొన్ని రాష్ట్రాల, దేశాల్లోని ఉగ్రవాద సంస్థలతో సంబంధాలు ఏర్పాటు చేసుకున్నారు.వ్యూహాలను పంచుకున్నారు. సరికొత్త ఆయుధాలను పార్టీకి సమకూర్చారు. అతనికి అనేక రహస్య స్థావరాలతో పరిచయాలు ఉన్నాయి. తలుచుకుంటే, దేశం విడిచి వెళ్లగలడు. కానీ, కేడర్ నీరుగారిపోతుందని ఉండిపోయాడు. అనారోగ్యం, వృద్ధాప్య సమస్యలు ప్రారంభమైనా, మరికొంత కాలం ఎక్కడో ఒక దగ్గర సురక్షితంగా బతకాలని ఆశ ఆయనకు లేదు. ఎన్ కౌంటర్‌లో అతన్ని హతమార్చినట్టు కేంద్ర ప్రభుత్వం ప్రకటించినా, ఒడిశాలోని ఒక ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్టు అందిన సమాచారంతో ప్రత్యేక పోలీస్ బలగాలు అదుపులోకి తీసుకొని, అబూజ్ మడ్ అడవుల్లో కాల్చి చంపేశారని ఒక సమాచారం వెలుగులోకి వచ్చింది. మీడియాలో కనిపిస్తున్న ఆయన తలకణత వద్ద బుల్లెట్ గాయం కనిపించడం అనేక అనుమానాలకు దారితీస్తోంది. ఏమనుకున్నా అతడి మరణం సత్యం. ఒక యోధున్ని ఉత్తరాంధ్ర, ప్రత్యేకంగా శ్రీకాకుళం జిల్లా కోల్పోయింది.

## టిపిసిసి అధ్యక్షుల మహేష్ గౌడ్ జన్మదిన వేడుకలు

మన సాక్షి గొంతుక/మల్యాల



మల్యాల మండల కేంద్రంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలను మల్యాల మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర కోఆర్డినేటర్ వైద్యుల అంజన్ కుమార్,పార్టీ అధ్యక్షులు దొంగ ఆనంద రెడ్డి ,జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యం శంకర్ , యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శనిగారపు తిరుపతి, మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ మల్లేశ్వరి గౌడ్, యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు నాగులపేట సంజీవ్, వెల్మ లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీపీ దారం ఆదిరెడ్డి , ముత్యాల రామలింగ రెడ్డి , తోట్ల చంద్రశేఖర్, సంత ప్రకాష్ రెడ్డి , మ్యాక లక్ష్మణ్, కంచర్ల లక్ష్మణాచారి ,నేరెళ్ల సతీష్ రెడ్డి,నరసింహారెడ్డి, తిరుపతిరెడ్డి,రాజు రెడ్డి , కనకట్ల జలంధర్, ముప్పారపు సాగర్ మిట్టీ శీను, నక్క అనిల్, సుల్తాన్ సుదర్శన్ , కటకం వినయ్ , గుర్రం వెంకన్న , వెంకటేష్ , మర్రి లక్ష్మణ్, దూడం రామాంజనేయులు, చిరుత మారుతి, తాళ్ల హరినాథ్, ఎండి ఇమామ్, ప్రసాద్,ప్రతాప్,సదాశివ రెడ్డి, కంటే అరుణ్,తదితరులు పాల్గొన్నారు.

## శంకర్‌పల్లి మున్సిపాలిటీకి ఉత్తమ పర్యావరణ అవార్డు: మున్సిపల్ కమిషనర్ యోగేష్

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి



శంకర్‌పల్లి మున్సిపాలిటీకి తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ఉత్తమ పర్యావరణ పని తీరు అవార్డు రావడం జరిగిందని మునిసిపల్ కమిషనర్ యోగేశ్ తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ యోగేష్ శనివారం విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఐదు మున్సిపాలిటీలతో పాటు శంకర్‌పల్లి మున్సిపాలిటీకి ఈ అవార్డు దక్కిందని తెలియజేశారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జూన్ 5న తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఆడిటోరియం సనత్ నగర్ లో జరిగే కార్యక్రమంలో ఈ అవార్డును అందించనున్నారని పేర్కొన్నారు

## జన్మదిన వేడుకలు

మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.



బచ్చన్నపేట మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి అల్వల ఎల్లయ్య,పట్టణ అధ్యక్షుడు కోడూరి మహాత్మ చారి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జంగిటి విద్యనాథ్ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రదేశ్ పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు, జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అరుణ దంపతుల వివాహ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి , జనగామ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ శివరాజ్ యాదవ్ ,జిల్లా ఉపాధ్యక్షుడు గంగం నరసింహ రెడ్డి పాల్గొని కేక్ కట్ చేసి సంబరాలను ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో జై రేవంత్ రెడ్డి జై మహేష్ కుమార్ గౌడ్, జై కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ,సీనియర్ నాయకులు బాలకిషన్ గౌడ్, ఎండి మసూద్, గిద్దెల రమేష్,సిద్దుల గుట్ట చైర్మన్ ఆముదాల మల్లారెడ్డి, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పిన్నింటి నారాయణరెడ్డి, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షుడు చెరుకూరి శ్రీనివాస్, ఓబిసి సెల్ మండల అధ్యక్షుడు దాచేపల్లి నర్సింగరావు, కోడువా టూర్ డైరెక్టర్ నిమ్మ కరుణాకర్ రెడ్డి సూత్రపు రామకృష్ణ, గ్రామ శాఖ అధ్యక్షులు గణపురం నాగేష్,నిమ్మ కరుణాకర్ రెడ్డి, ఆంజనేయులు గౌడ్ ,పార్టీ నాయకులు గుర్రపు బాలరాజు ,శ్రీనివాస్ రెడ్డి, యాదిరెడ్డి, , పిన్నింటి బాబు రెడ్డి, పస్తం పోచయ్య, సిరిపాటి రామదాస్ ,చింతల కర్ణాకర్, దాచేపల్లి రాజయ్య, సందెల రాములు, అంబాల ఆగయ్య గౌడ్, దేవరకొండ రమేష్ ,అవధూత శ్రీనివాస్ ,జంగిటి సిద్ధులు, కోక్కల కొండ బాబు, నీళ్ల కృష్ణవేణి ,జాంగిర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మరాజ్యంలో నిరుపేదల కు న్యాయం జరుగుతుంది

ఇందిరమ్మ రాజ్యంలో అర్హులైనటువంటి 19 మంది లబ్ధిదారులకు ఇళ్ల పట్టాల పంపిణీ గ్రామ శాఖ అధ్యక్షులు శివ యాదవ్, ఇందిరమ్మ కమిటీ అధ్యక్షులు కుర్ర చక్రియ నాయక్ చేతిలో మీదుగా ఇళ్ల పట్టాలు అందజేసి ముగ్గు పోయించడం జరిగింది

మన సాక్షి గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం మొహబత్ నగర్ గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు సర్టిఫికెట్లు అలాగే ముగ్గు వేయించడం జరిగింది కేఎల్ఆర్ చొరవతో ఆధ్వర్యంలో మహా అద్భుతంగా మాకు 19 ఇల్లు రావడం జరిగింది అందులో ఈరోజు ఐదు ఇల్లు ముగ్గు వేయడం జరిగింది ఇదంతా గ్రామ శాఖ అధ్యక్షుడు శివ యాదవ్ ఇందిరమ్మ కమిటీ అధ్యక్షుడు మాజీ వార్డ్ మెంబర్స్ కొర్ర చక్రియ నాయక్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హేమ్ల నాయక్ ఎం. రాజు నాయక్ మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మొహబ్బత్ నగర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం కాంసెన్సీ ఇన్చార్జి కిచ్చన్న గారిలక్ష్మారెడ్డి అలాగే దీప భాస్కర్ రెడ్డి అన్నకి కృతజ్ఞతలు తెలుపుతూ... మీ గ్రామ శాఖ అధ్యక్షుడు శివ యాదవ్



## మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవిరేసులోకంచర్ల లక్ష్మణాచారి

మన సాక్షి గొంతుక/మల్యాల


మల్యాల మండల కేంద్రంలో, కాంగ్రెస్ పార్టీ సంస్థాగత బలోపేతం చేయడానికి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆదేశాల మేరకు ఇంచార్జీ వైద్యుల అంజన్ కుమార్ శనివారం మల్యాల విచ్చేయగా మండల అధ్యక్ష, వివిధ గ్రామ అధ్యక్ష మరియు బ్లాక్ అధ్యక్ష పదవులకు నాయకుల నుండి పూర్తి బయోడేటాను ఇంచార్జీ స్వీకరిస్తున్న తరుణంలో మల్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా నామినేషన్ పత్రాలను మండల నాయకుల సమక్షంలో అందించిన లక్ష్మణ చారి.



## విద్య అభివృద్ధికి కృషి చేయాలి

మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని ఐదు రోజుల శిక్షణలో నేర్చుకున్న అంశాలను పాఠశాలల్లో తరగతి గదిలో అమలుపరిచి విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేయాలని మండల విద్యాధికారి ఐ వెంకటరెడ్డి, ఉద్బోధించారు. మండలకేంద్రంలోని ఆదర్శ పాఠశాల ఐదు రోజులపాటు జరిగిన ఉపాధ్యాయుల శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ శిక్షణలో అనేక అంశాలను నేర్చుకున్నామని వాటి ద్వారా బోధన సులభతరం కావడానికి కాకుండా విద్యార్థులకు తొందరగా అర్థమయ్యే అవకాశం ఉన్నందున ఉపాధ్యాయులు తరగతి గదిలో శిక్షణను అన్వయించి ఉత్తమ ఫలితాలను సాధించాలని కోరారు



RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం 25 మే 2025

# కార్పొరేట్ సంస్థలకి దోచి పెడుతున్న మోడీ ప్రభుత్వం

సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాపర్తి రాజు. మనసాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.



జనగామ జిల్లా బచ్చన్నపేటనరేంద్ర మోడీ ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరుతో అటవీ సంపదను ఆదాని అంబానీలకు అప్ప చెప్పడం కోసం నిరుపేదలైన ఆదివాసి గిరిజనులను ఎన్కౌంటర్ పేరుతో చంపుతూ అటవీ భూములను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టే కుట్రలో భాగమేనని ఈ ఆపరేషన్ కగార్ అని వెంటనే ఆపరేషన్ కగార్ నిలిపివేయాలని సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు అన్నారు. శనివారం రోజున సిపిఎం బచ్చన్నపేట మండల కమిటీ ఆధ్వర్యంలో పార్టీ సభ్యులకు రాజకీయ శిక్షణ తరగతులు బచ్చన్నపేటలోని పాత సినిమా థియేటర్ హాల్లో నిర్వహించారు. ఈ క్లాసులోకి ప్రారంభ సూచికగా సిపిఎం జెండాను జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు ఆవిష్కరించారు. అనంతరం శిక్షణ తరగతులకు మినలాపురం ఎల్లయ్య ప్రిన్సిపాల్ గా వ్యవహరించగా రాపర్తి రాజు జాతీయ అంతర్జాతీయ పరిస్థితులపై క్లాస్ బోధించారు ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ దేశంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పెట్టుబడిదారులకు అనుకూలమైన ఆర్థిక విధానాలను అమలు చేస్తూ పేద ప్రజలను ఇబ్బందులు గురిచేస్తుందని అన్నారు. దేశ సంపద పకృతి వనరులు ప్రభుత్వంగ సంస్థలను సంపద సృష్టికర్తలైన కార్మికులు కర్షకులను స్వదేశీ విదేశీ కార్పొరేట్లకు తాకట్టుపెట్టే విధంగా బిజెపి ప్రభుత్వం ఉందన్నారు. మధ్యాహ్నం క్లాసును సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సాంబరాజు యాదగిరి కులం మతం పార్టీ అవగాహన అనే క్లాసును బోధించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్, మండల కమిటీ సభ్యులు రావుల రవీందర్ రెడ్డి, బండ కింది బాల నారాయణ ,అన్న బోయిన రాజు ,పర్వతం నర్సింలు, తాడెం రాములు, ఇంజ ఎల్లయ్య, భైరగోని బలరాములు ,రామగళ్ళ అశోక్ ,ఎడబోయిన రవిందర్ రెడ్డి ,గంధమల్ల మనీ, కర్రె రాములు ,గంధమల్ల నరసింహ స్వామి,పొన్నాల రాజవ్వ,చొక్కామ్ సులోచన గంగరబోయిన బుచ్చమ్మ,హరిస్వర్ణ పాకాల కవిత స్వప్న,శిరీష,సుభాషిణి, తదితరులు పాల్గొన్నారు.



# బిజెపి తోనే రైతుల అభివృద్ధి సాధ్యం

మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని జై జవాన్ జై కిసాన్ అని బిజెపి మండల అధ్యక్షులు బంగారు మహేష్ అన్నారు అనంతరం మాట్లాడుతూ దేశానికి జవాన్ ఎంతనో రైతు అంతే అన్నట్టు మన ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈ కిసాన్ క్రెడిట్ కార్డ్ తీసుకురావడం ఎంతో సంతోషకరంగా ఉన్నది జై కిసాన్ దేశంలో ప్రతి రైతును గుర్తించి దేశానికే ఒక వెన్నుముక రైతుని దేశం మొత్తం ప్రతి రైతుకు కిసాన్ క్రెడిట్ కార్డు ప్రతి రైతు తీసుకోవాలని దేశంలో ఫసల్ బీమా యోజన పంట నష్టపోయిన రైతులకు సబ్సిడీ అందే విధంగా ఎరువులకు విత్తనాలకు మరియు పురుగు మందులకు సబ్సిడీ వచ్చే విధంగా ఈ కిసాన్ క్రెడిట్ కార్డ్ ప్రతి రైతుకు ఉపయోగపడుతుందని మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రైతులందరికీ కిసాన్ క్రెడిట్ కార్డ్ ఇవ్వడం జరుగుతుంది అందరూ వినియోగించుకోవాలని కోరారు.




# లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ జగద్గిరిగుట్ట ఎస్సై శంకర్..

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్


మన సాక్షి గొంతుక మే 24 హైదరాబాద్ చట్టానికి విలువ ఇచ్చి చట్టాన్ని కాపాడాల్సిన జగద్గిరిగుట్ట ఎస్సై శంకర్ లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ గా ఏసీబీకి పట్టుబడ్డాడు. జగద్గిరిగుట్ట ప్రాంతానికి చెందిన ఒక వ్యక్తి బ్యాండ్ బాజా నిర్వహిస్తున్నారు. కొద్దిరోజుల క్రితం పోలీస్ స్టేషన్ లో సౌండ్ పొల్యూషన్ యాక్ట్ కింద అతనిపై కేసు నమోదు అయింది. ఇందులో భాగంగా సౌండ్ ఎక్విప్మెంట్స్ ను ఎస్ఐ శంకర్ సీజ్ చేశారు. వాటిని తిరిగి ఇచ్చేందుకు ఎస్ఐ శంకర్ 15 వేల రూపాయలు లంచం డిమాండ్ చేశారు. అది ఒప్పుకున్న బాధితుడు ఏసీబీని ఆశ్రయించాడు. శనివారం ఉదయం ఎసిబి రంగ ప్రవేశం చేసి సదర్ యువకునితో 15 వేల రూపాయలు లంచం రూపేనా ఎస్ఐ శంకర్ కి ఇస్తుండగా రెడ్ హ్యాండెడ్ గా ఏసీబీ పట్టుకున్నారు. కేసు నమోదు చేసి ఎస్ఐ శంకర్ ని నాంపల్లి కోర్టులో హాజరు పరిచారు.

# తుక్కుగూడలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతోసమావేశంకేఎల్ఆర్

స్థానిక ఎన్నికలపై సమావేశం ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరిశ్రీకాంత్)



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం తుక్కుగూడ లో కాంగ్రెస్ పార్టీ మీటింగ్ కాసేపట్లో (4పీఎం) జరగనుంది. పార్టీ సంస్థాగత బలోపేతం, జైబాపు, జైభీమ్, జైసంవిధాన్ కార్యక్రమాల రివ్యూ, వచ్చే స్థానిక ఎన్నికల సమయత్తంపై ముఖ్య నాయకులు, కార్యకర్తలతో చర్చించనున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, ఇందిరమ్మ కమిటీ మెంబర్లు, బూత్ అధ్యక్షులు, దేవాలయ, మార్కెట్ కమిటీ సభ్యులు, మండల, జిల్లా, డివిజన్ స్థాయి నాయకులు, మహిళా నాయకురాళ్లు, పార్టీ అన్ని విభాగాల ప్రతినిధులు పాల్గొనాలి.ఇట్లు...కిచ్చెన్నగారిలక్ష్మారెడ్డి కార్యాలయం.తుక్కుగూడ – మహేశ్వరం నియోజకవర్గం.



# వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూ-వరులను ఆశీర్వదించిన రాష్ట్ర నాయకులు సాదం సంపత్ కుమార్

మన సాక్షి గొంతుక ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జున సాగర్ నియోజకవర్గం

తిరుమలగిరి (సాగర్)మండలం, నాయకుని తాండ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు మేరావాత్ రవి నాయక్ కుమార్తె రజిత –మధు గార్ల వివాహ వేడుకకు హాజరై నూతన వధూ –వరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాదం సంపత్ కుమార్ ఈ వేడుకలో పాల్గొన్న మండల పార్టీ అధ్యక్షులు పిడిగం నాగయ్య, మేరావత్ హతి రామ్, పగడాల పెద్దిరాజు, మేకపోతుల కార్తీక్, గుండాల కృష్ణ, ఖాశిం, గుండాల రవి,మూడావత్ రామారావు, మేరవాత్ శ్రీను, జరుపుల సీతా తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ ఆసుపత్రిలో కోవిడ్ కమిటీ ఏర్పాటు...

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్



మన సాక్షి గొంతుక మే 24 హైదరాబాద్ కూకట్ పల్లి మరియు వేరే ప్రాంతానికి చెందిన ఇద్దరికీ కోవిడ్ పాజిటివ్ రావడంతో గాంధీ ఆసుపత్రి పాలన యంత్రాంగం అప్రమత్తమయింది. శనివారం సూపరింటెంట్ డాక్టర్ రాజకుమారి చైర్మన్ గా వ్యవహరిస్తూ పలు విభాగాల్లోని పదిమంది వైద్య నిపుణులతో ప్రత్యేక కోవిడ్ కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు డాక్టర్ రాజకుమారి ప్రకటించారు. 60 బెడ్లతో కూడిన మూడు వార్డులను ఇప్పటికే సిద్ధం చేసినట్లు డిప్యూటీ సూపరిండెంట్ డాక్టర్ సునీల్ తెలిపారు. వైరస్ లక్షణాలు కనిపిస్తే డాక్టర్లను సంప్రదించాలని వారి సలహా మేరకు గాంధీ ఆసుపత్రిలో అడ్మిట్ కావాలని ఆయన అన్నారు. కోవిడ్ వస్తే భయపడవలసిన అవసరం లేదని దానికి చికిత్స ఉందని ఆయన అన్నారు. జాగ్రత్తలు తీసుకుంటే సరిపోతుందని లక్షణాలున్న వారు వెంటనే ఆసుపత్రిలో సంప్రదించాలని సూపరింటెంట్ డాక్టర్ రాజకుమారి మీడియాకు తెలిపారు.

# నూతన విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన భోజన్న..

ఘనంగా సన్మానించిన సి పి ఎస్ ఎంప్లాయీస్ యూనియన్...
మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్

మన సాక్షి గొంతుక మే 24 హైదరాబాద్ జనగాం జిల్లా నూతన విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు చేపట్టిన భోజన్న ని తెలంగాణ స్టేట్ సిపిఎస్ ఎంప్లాయిస్ యూనియన్ జనగామ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. మొదట శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన నాయకులు ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా అధ్యక్షులు కాకాని లక్ష్మణమూర్తి ప్రధాన కార్యదర్శి మేడ మనోజ్ కుమార్ కోశాధికారి బెజ్జం సునీల్ కుమార్ అంజయ్య రజిత కుమారి బలరాం మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# బిజెపి నాయకులను పరామర్శించిన శ్రీరాములు అందెల

మనసాక్షి గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల్ తుమ్మలూరు గ్రామానికి చెందిన దోమ గణేష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన విషయం తెలుసుకొని ఈరోజు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ అందెల శ్రీరాములు గణేష్ నివాసానికి వెళ్లి పరామర్శించడం జరిగింది. అనంతరం అనారోగ్యంతో బాధపడుతున్న బిజెపి నాయకులు కొండల్ యాదవ్ ని కూడా నివాసానికి వెళ్లి పరామర్శించారు. చేవెళ్ల పార్లమెంట్ కో కన్వీనర్ అనంతయ్య గౌడ్, మాజీ ఎంపీటీసీ సభ్యులు సుదర్శన్ యాదవ్, బిజెపి సీనియర్ నాయకులు కుండే కుమార్, మాజీ సర్పంచులు సురేష్, శ్రీరాములు యాదవ్, గ్రామ సీనియర్ నాయకులు రామచంద్రారెడ్డి, రఘువీర్, మల్లేష్, రమేష్, కిషోర్, కృష్ణ మరియు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# దెబ్బతిన్న రోడ్లను పరిశీలించిన దేప భాస్కర్ రెడ్డి

ఎర్రకుంట లోని పెట్రోల్ పంపు నుంచి పింకు ప్యాలెస్ వరకు వరద సమస్య
మనసాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)



రంగారెడ్డి జిల్లామహేశ్వరం నియోజకవర్గం జల్ పల్లి మున్సిపాలిటీలోని ఎర్రకుంట%ఁ% షాహిన్ నగర్ ప్రాంతంలో మహేశ్వరంనియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి పర్యటించారు. ఎర్రకుంటలోని పెట్రోల్ పంపు నుంచి పింక్ ప్యాలెస్ వరకు దెబ్బతిన్న రోడ్డును ఆయన స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.ఈ విషయమై ఇప్పటికే మంత్రి శ్రీధర్ బాబు, మహేశ్వరం ఇంచార్జ్ కేఎల్లార్ సహకారంతో 47 లక్షల రూపాయల నిధులు మంజూరు అయిందని తెలిపారు.ఎర్రకుంట బిలాల్ మజీద్ నుంచి ప్రధాన రహదారి వరకు డ్రైనేజీ పైప్ లైన్ నిర్మాణంతో పాటు ఉమర్ ఫారూఖీ మసీదు వరకు నూతనంగా రోడ్డు వేయనున్నట్లు తెలిపారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాకే ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్నారు. రహదారి నిర్మాణంతో శ్రీశైలం వెళ్లే వాహనదారులకు వెసులుబాటు కలుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో జల్ పల్లి మున్సిపల్ కమిషనర్ బి. వెంకట్ రామ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు షైక్ జహంగీర్ మాజీ కౌన్సిలర్బి.యాదగిరి, అబ్దుల్ భారీ,యూసఫ్ ఖాద్రి,తయ్యాబ్ దహని,మస్నా రవికుమార్, సయ్యద్ అబ్దుల్ రౌఫ్, నవాజ్ తదితరులు పాల్గొన్నారు,

# ప్రజల మధ్య ఉండే లీడర్లకే గుర్తింపు: కిచ్చన

మధ్యలో ఆగిపోకుండా ఉండేందుకే 60 గజాల్లో ఇందిరమ్మ ఇళ్లు.పార్టీ పదవులు స్థానిక నాయకులే నిర్ణయిస్తారు.
సంక్షేమ పథకాల అమలు తుది నిర్ణయం ఇందిరమ్మ కమిటీలదే33శాతం రిజర్వేషన్లతో ఆడపడుచులకు మంచి అవకాశాలు
. మనసాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం తుక్కుగూడ కార్యాలయంలో కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశం.స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతీ నాయకుడు, కార్యకర్త పనిచేయాలని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు.వచ్చే ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ అమలు చేసి తీరుతామని హామీ ఇచ్చారు. తుక్కుగూడ కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో కేఎల్ఆర్ మాట్లాడారు.ప్రజల మధ్య ఉన్న నాయకులకే పార్టీ పదవులు, భవిష్యత్ లో టికెట్లు కేటాయిస్తామన్నారు. ఇందిరమ్మ ఇళ్లతో సహా కాంగ్రెస్ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలన్నీ ఇందిరమ్మ కమిటీల తుది నిర్ణయం ప్రకారమే జరుగుతుందని మరోసారి అన్నారు కిచ్చెన్న.సన్నబియ్యం వల్ల పేదలకు మంచి అన్నం సహా మధ్యతరగతికి ఆర్థిక భారం తగ్గిందన్నారు.ఇందిరమ్మ ఇళ్లను మధ్య ఆపకుండా ఉండేందుకే 60గజాల్లో ఇల్లు కట్టుకోవాలన్న నిబంధన ప్రభుత్వం పెట్టిందన్నారు లక్ష్మారెడ్డి.దామాషా ప్రకారమే వచ్చే ఎన్నికల్లో సీట్లు కేటాయింపునకు సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని కేఎల్ఆర్ అన్నారు.జైబాపు, జైభీమ్, జైసంవిధాన్ కార్యక్రమంతో బడుగు, బలహీన వర్గాలకు కేంద్ర నాయకత్వం బీజేపీ చేస్తున్న ఆరాచకాలను వివరించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, ఇందిరమ్మ కమిటీలు, పార్టీ అనుబంధ నాయకులు, మహిళ నాయకురాళ్లు, బూత్, గ్రామ, వార్డు, డివిజన్ నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# టిఆర్జిఎస్ రాష్ట్రస్థాయి శిక్షణ తరగతులు ప్రారంభించిన ఆ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు రవి నాయక్

మన సాక్షి గొంతుక ప్రతి నిధి లింగారెడ్డి నక్కల నాగార్జున సాగర్ నియోజకవర్గం







అనుముల మండలం హాలియా తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గిరిజన నాయకులకు రాష్ట్రస్థాయి శిక్షణ కార్యక్రమాన్ని ఆ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ధీరావత్ రవి నాయక్ ప్రారంభించడం జరిగింది.శనివారం హాలియా విశ్రాంతి ఉద్యోగుల భవన్ నందు టిఆర్జిఎస్ రాష్ట్ర స్థాయి శిక్షణ తరగతులను ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రామవత్ జవహర్ నాయక్ అధ్యక్షతన నిర్వహించారు ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు రవి నాయక్ రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు న్యాయవాది ఆంగోతు లలిత మాట్లాడుతూ గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని తండాలను రెవెన్యూ గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసే అభివృద్ధి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు గిరిజనులను చైతన్యవంతులుగా తయారు చేసి వారి హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు ప్రవేట్ కార్పోరేట్ విద్యాసంస్థల్లో గిరిజన విద్యార్థులకు విద్యాహక్కు చట్టం ప్రకారం 25% ఉచిత సీట్లు ఇచ్చే విధంగా అమలు చేయాలని అన్నారు గిరిజన భూములను నూతన వ్యవసాయ పద్ధతిలో ప్రభుత్వ సహకారంతో అభివృద్ధి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో టి ఆర్ జి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోర్ర శంకర్ నాయక్, రాష్ట్ర సహాయ కార్యదర్శి రామవత్ నరేష్ నాయక్ సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ వేగావత్ భాస్కర్ నాయక్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు శ్రీను నాయక్ జిల్లా ఉపాధ్యక్షులు నేనావత్ అశోక్ నాయక్ ఉద్యోగస్తుల సంఘ నాయకులు చంద్రుడు నాయక్ జిల్లా సహాయ కార్యదర్శి రమావత్ రాజు నాయక్ చందర్ నాయక్ నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు రమావత్ లాలు నాయక్, రమావత్ రమేష్ నాయక్ వివిధ మండలాధ్యక్షులు దేవేందర్ నాయక్ రమా శ్రీను నాయక్ ప్రమాద రమేష్ నాయక్ నియోజకవర్గ కోశాధికారి ప్రదీప్ నాయక్ నియోజకవర్గ సలహాదారుడు రాములు నాయక్ శివ నాయక్ చిట్టి బాయి దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షుడు నరేష్ నాయక్ కిరణ్ నాయక్, లాల్ సింగ్ నాయక్ మునిలాల్ ,హచ్చు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు వర్ర వెంకటరెడ్డి

మన సాక్షి గొంతుక ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జునసాగర్ నియోజకవర్గం



నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గ%శీ% పెద్దవూర మండలం చలకుర్తి గ్రామ వాస్తవ్యులు మా మిత్రులు గడ్డం వెంకటేశ్వర్లు – కీర్తిశేషులు పుష్ప ప్రథమ పుత్రిక ఉష అదే గ్రామ వాస్తవ్యులు గాలిమేట్టి సైదులు– ముత్తమ్మ కనిష్ట పుత్రుడు సింహాద్రి లకు మల్లికార్జున ఫంక్షన్ హాల్, పెద్దవూర ఎక్స్ రోడ్డు లో జరిగిన వివాహ మహెూత్సవానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన తెలంగాణ మలిదశ ఉద్యమకారులు వర్ర వెంకటరెడ్డి–గంగాభవాని మరియు జిల్లా పార్టీ సీనియర్ నాయకురాలు గార్లపాటి యాదమ్మ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కర్రే చక్రికా పుట్టిన రోజు సందర్భంగా అన్నదానం

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:




దేవరుప్పుల మండలం సింగరాజు పల్లి గ్రామానికి చెందిన కర్రే వీరస్వామి స్వప్న దంపతుల కుమార్తె చక్రికా పుట్టినరోజు సందర్భంగా జనగామ జిల్లాలోని రాజరాజేశ్వరి అనాధాశ్రమంలో పవన్ కళ్యాణ్ హెల్పింగ్ పీపుల్స్ జనగామ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా కర్రె వీరస్వామి మాట్లాడుతూ తమ కూతురు పుట్టినరోజు సందర్భంగా అన్నదానం చేయడం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జోగు భాస్కర్,కర్రే రాజశేఖర్,జోగు ఉదయ్,నరేంద్ర పవన్, మను తదితరులు పాల్గొన్నారు.

# గజలాపురం గ్రామంలో పలు కుటుంబాలను పరామర్శించి వారికి ఆర్థిక సహాయం చేసిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండన్న

మన సాక్షి గొంతుక ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జున సాగర్ నియోజకవర్గం







నల్గొండ జిల్లా, నాగార్జునసాగర్ నియోజకవర్గం,మాడ్గులపల్లి మండలం, గజలాపురం గ్రామంలో జక్కా నారాయణమరణించారని విజయేందర్ రెడ్డి మద్దిరాల మరియు మద్దిరాల లక్ష్మా రెడ్డి ద్వారా తెలుసుకొని వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి మనోధైర్యం కల్పించి వారికి ఆర్థిక సహాయం చేసిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండన్న అదేవిధంగా ఆ గ్రామ వాస్తవ్యులు అయినటువంటి కుక్కమూడి లక్ష్మి మరణించారని తెలుసుకొని వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి ఆర్థిక సహాయం చేసిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండన్నకుక్కమూడి మహేష్ కి ఇటీవల యాక్సిడెంట్ అయ్యి నడవలేని మరియు మాట్లాడలేని స్థితిలో వున్నారని తెలుసుకొని వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి ఆర్థిక సహాయం చేసిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండన్న తో పాటు ఈ కార్యక్రమంలో మాజీ సొసైటీ కోపరేటివ్ నాగెండ్ల కృష్ణారెడ్డి, షేక్ ముస్తాఫ, అబ్దుల్ కరీం,మద్దిరాల సైదిరెడ్డి, సైదులు, గజ్జల నాగార్జున రెడ్డి, ఇస్రం లింగస్వామి,కలగాని భరత్ తేజ, గోపగాని నర్సయ్య,వేణు, శ్రీనివాస్ మరియు గజలాపురం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# దాత్రుత్వంతో స్పందించిన సబితా ఇంద్రారెడ్డి..

మొక్కలు నాటుతున్న సిబ్బందిపై ద్విచక్ర వాహనం ఢీకొనడంతో... వృద్ధుడికి. స్వల్ప గాయాలు వెంటనే దగ్గర ఉండి హాస్పిటల్ కి తరలించిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి
మనసాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం గేటు వద్ద రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటుతున్న సిబ్బంది పైకి ద్విచక్ర వాహనం దూసుకురావడంతో ఒక వృద్ధుడికి స్వల్ప గాయాలు కావడం జరిగింది..మహేశ్వరం నియోజకవర్గంలో పలు వివాహ వేడుకల్లో పాల్గొని మహేశ్వరం నుండి హైదరాబాద్ వైపుగా వెళ్తున్న మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి మహేశ్వరం గేటు వద్ద జరిగిన సంఘటనను చూసి కాన్వాయ్ ఆపి బాధితున్ని పరామర్శించి హాస్పిటల్ కు పంపించి దాత్రుత్వం చాటుకున్న సబితా ఇంద్రారెడ్డి... తో పాటు మహేశ్వరం నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ సెక్రటరీ సామ మహేందర్ రెడ్డి , బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రామిడి రామ్ రెడ్డి ,బిమిడి.జంగారెడ్డి ,నందినేని నరేందర్ రెడ్డి ,మహేశ్వరం నియోజకవర్గం ఎస్టీ సెల్ మాజీ అధ్యక్షులు లచ్యానాయక్ ,వెంకటరాజిరెడ్డి ,మహేశ్వరం మండలం పి.ఎ.సిఎస్ డైరెక్టర్ కాడమోని ప్రభాకర్,వద్ది శ్రీనివాస్ తదితరులు ఉన్నారు...



# ఇందిరమ్మ ఇల్లు పేదవాడి... కళ్ళల్లో ఆనందం

కొండారెడ్డిపల్లి గ్రామంలో.. ఇందిరమ్మ కమిటీ ఆధ్వర్యంలో..ముగ్గు పోయించిన నాయకులు మనసాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)





రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గంలో కేశంపేట్ మండలం కొండారెడ్డిపల్లి గ్రామంలో ఇందిరమ్మ కమిటీ ఆధ్వర్యంలో... లబ్ధిదారులకు ముగ్గు పోయించి భూమి పూజ చేయడం జరిగింది . ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్న ఇందిరమ్మ కమిటీ సభ్యులు త్రిప్పిశెట్టి సుదర్శన్, మాజీ సర్పంచ్ పోలేపోగు రాజు,వట్టెల లింగం, ఏర్పుల లింగం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తార్నాక శ్రీను, సూరం శ్రీను, గ్రామపంచాయతీ కార్యదర్శి స్వరూప్ కుమార్ ,కారోబార్ రాజు, యాదయ్య,రాము, శ్రీను, ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు తదితరులు పాల్గొనడం జరిగింది

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# ఎస్సై వేణుకు వెల్లువెత్తిన జన్మదిన శుభాకాంక్షలు..

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్




మన సాక్షి గొంతుక మే 24 హైదరాబాద్ ఆత్మకూరు మండలం నీరుకుళ్ళ గ్రామంలో ఆర్షం లచ్చయ్య నీలమ్మ ఆదర్శ దంపతుల కుమారుడైన ఆర్షం వేణు మొదట నుండి గురుకుల విద్యను అభ్యసిస్తూ తల్లిదండ్రుల ప్రోత్సాహంతో బాబాయి పోలీస్ మొగిలి ప్రోత్సాహంతో ఉన్నత చదువులు చదివి మొదట కానిస్టేబుల్ గా ఆ తర్వాత ట్రాఫిక్ ఎస్ఐగా ప్రజలకు సేవలందిస్తూ గ్రామ ప్రజల ఆశీర్వాదం పొందుతూ ముందుకు సాగుతున్న ట్రాఫిక్ ఎస్ఐ ఆర్షం వేణు జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా జిల్లావ్యాప్తంగా జరిగాయి. ఈ వేడుకలకు నీరుకుల్లా పెంచికలపేట కేశవాపూర్ జిల్లా వ్యాప్తంగా ఉన్న గ్రామాల నుండి సన్నిహితులు స్నేహితులు రాజకీయ నాయకులు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఇటువంటి జన్మదిన వేడుకలు ఎన్నో జరుపుకోవాలని ఎస్సై వేణుని మనసారా దీవించిన సంఘటన ఈరోజు జిల్లా వ్యాప్తంగా జరిగింది. పెద్ద కుటుంబం నుండి వచ్చిన వేణు కుటుంబానికి అనుకూలంగా మానవ మర్యాదలు క్రమశిక్షణ సంరక్షణలో పెరిగి ఉన్నత చదువులు చదివి మరెన్నో శిఖరాలు అందుకుని గ్రామ జిల్లాస్థాయిలో ప్రజలకు సేవ చేయాలని బాబాయి పోలీస్ మొగిలి మీడియాకు వివరించారు.

# తొర్రూర్ పట్టణ లో భారీ తిరంగా ర్యాలీ...

## ఆపరేషన్ సిందూర్ విజయం తో భారత్ సైన్యం సత్తా చాటింది...

## ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ శాసనసభ్యులు మార్తినేని ధర్మారావు...

మన సాక్షి గొంతుక /తోరూర్ మే 24.ఆపరేషన్ సిందూర్ విజయం పురస్కరించుకుని భారత త్రివిధ దళాల కు వందనం చేస్తూ ఈరోజు తొర్రూరు పట్టణంలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో భారీ తిరంగా ర్యాలీ నిర్వహించడం జరిగింది.స్థానిక రామకృష్ణ థియేటర్ నుండి వెంకటేశ్వర్లు థియేటర్ మీదుగా కూరగాయల మార్కెట్ వరకు జాతీయ జెండాలను చేతబూని పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈసందర్భంగా కూరగాయల మార్కెట్ వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ శాసనసభ్యులు మార్తినేని ధర్మారావు గారు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. పెహల్గాం వద్ద హిందువులపై ఉగ్రవాదుల






దాడుల తర్వాత ప్రధాని నరేంద్ర మోడీ గారు భారత సైన్యానికి పూర్తి స్వేచ్ఛ ఇచ్చి ఒకే ఒక్క రాత్రి లో పాకిస్థాన్ లో ఉన్న 9 ఉగ్రవాద స్థావరాలను పూర్తి స్థాయిలో ధ్వంసం చేయడం జరిగింది అని, సుమారు వంద మంది ఉగ్రవాదుల ను అంతమొందించారని, ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్థాన్ భారత్ పై దాడికి యత్నిస్తే వెంటనే వారి మిసైళ్ళను మన త్రివిధ దళాల డ్రోన్ లు,క్షిపణులతో కూల్చివేశారని , తెలిపారు.ప్రధాని నరేంద్ర మోడీ గారు పాకిస్థాన్ ను అష్ట దిగ్బంధం చేసి భారత్ ముందు మోకరిల్లేలా చేసి , ఉగ్రవాదం,పాక్ ఆక్రమిత కాశ్మీర్ విషయంలో తప్ప మరే విషయం లో చర్చలు లేవంటూ గట్టి హెచ్చరికలు చేశారు అని, పహెల్గాం లో భారత మహిళల సింధూరం చెరిపేసిన ఉగ్రవాదుల ను అంతం చేయడానికి ఆపరేషన్ సిందూర్ పేరుతో పాకిస్థాన్ పై పెద్ద ఎత్తున మన త్రివిధ దళాలు దాడులు చేసి పద కొండు ఏర్ భేస్ లు ధ్వంసం చేసి పాక్ ఆర్మీ ని కోలుకోలేని రీతిలో దెబ్బ తీసి ప్రపంచానికి మన త్రివిధ దళాల సత్తా మరోసారి నిరూపించింది అని తెలిపారు.భారత సైన్యానికి సంఘీభావం గా ప్రతీ భారతీయుడు విధిగా ఈ తిరంగా ర్యాలీ లో పాల్గొనాలని కోరారు.ఈ కార్యక్రమంలో సౌద రమేష్,లేగా రాం మోహన్ రెడ్డి,పూసాల శ్రీమాన్,గాదె రాంబాబు,కర్ర శ్రీనివాస్ రెడ్డి,కొలుపుల శంకర్, పల్లె కుమార్,పైండ్ల రాజేష్, గట్టు రాంబాబు, సాయిని ఝాన్సీ,అలిసేరి రవిబాబు, భాస్కర్ నాయక్,యాకాంభరం,జంజిరాల నాగరాజు,దొంగరి మహేందర్, సంతోష్, నవీన్, శివ,యాకయ్య,గంధం రాజు ,భరత్,రవి, విష్ణు, శేఖర్ సురేష్,విజయ్ కుమార్,విజయ, మహేష్,వినయ్ శర్మ, తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద హనుమాన్ జయంతి విజయవంతం

మన సాక్షి గొంతుక/మల్యాల శ్రీ ఆంజనేయస్వామి దేవస్థాము, కొండగట్టు శ్రీ స్వామి వారి పెద్ద జయంతి ఉత్సవములు,ఈ నెల 20-05-2025 నుండి 22-05-2025 వరకు ఛాత్తాద శ్రీవైష్ణవ ఆగమశాస్త్రానుసారముగా త్రయాహ్నిక త్రికుండాత్మక యాగము శ్రీస్వామి వారికి ( 3 ) రోజులు ప్రత్యేక అభిషేకములు, నిర్వహించబడినది. 22-05-2025 మధ్యాహ్నము పూర్ణాహుతి, సాయంత్రము సహస్ర దీపాలంకరణ, గరుడవాహన సేవతో ఉత్సవములు అత్యంత వైభవముగా ముగిసినవి. శ్రీ హనుమాన్ పెద్ద జయంతి ఉత్సవములకు సహకరించిన స్థానిక శాసన సభ్యులకు, జిల్లా కలెక్టర్, సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కి, మరియు వివిధ జిల్లా స్థాయి అధికారులు, వివిద ప్రభుత్వ శాఖలు, రెవెన్యూశాఖ, పంచాయితిరాజ్ శాఖ, పోలీసు డిపార్టుమెంట్, వైద్య మరియు ఆరోగ్య శాఖ, ఫైర్ సర్వీస్, విధ్యుత్ శాఖ, మిషన్ భగీరథ, వాటర్ సప్లయి, స్వచ్ఛంద సంస్థ సభ్యులు, సేవా సమితి సభ్యులు మరియు వివిద దేవాలయాల నుండి వచ్చిన డిప్యూటేషన్ సిబ్బంది, బ్యాంక్ సిబ్బందికి, పాత్రికేయులకు మరియు ఎలక్ట్రాన్ మరియు ప్రింట్ మీడియా వారికి, జయంతి ఉత్సవములలో పాల్గొని సేవలు అందించినందులకు గాను పేరు పేరున శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానము తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసిన కార్యనిర్వహణాధికారి శ్రీ కాంతారావు.



# చిన్న పొరపాట్ల వలన అపార్థాలు...

## పరస్పర సమన్వయంతో పరిష్కారం

## సరస్వతీ శిశుమందిర్ యాజమాన్యం ప్రకటన



శంషాబాద్, మే 24 (మన సాక్షి గొంతుక):సరస్వతీ శిశుమందిర్ పాఠశాలలో ఇటీవల చోటు చేసుకున్న కొన్ని సంఘటనల నేపథ్యంలో ఉపాధ్యాయులు, సిబ్బంది, పెద్దలు తీవ్ర చింత వ్యక్తం చేశారు. పాఠశాల యాజమాన్యం తరఫున కరస్పాండెంట్,స్పందిస్తూ స్పష్టతనిచ్చారు."చిన్న పొరపాట్లు, సమాచారం లోపాల వల్ల దేవాలయ కమిటీ, ఆర్యవైశ్య సంఘం నాయకులు, పాఠశాల సిబ్బంది మధ్య అపార్థాలు ఏర్పడ్డాయి. ఇది మానవ సంబంధాలను,దెబ్బతీయకూడదన్నది మా కోరిక. అందువల్ల అన్ని వర్గాలతో కలిసి ముఖ్య సమావేశం నిర్వహించాం," అని తెలిపారు."సమావేశంలో అందరూ స్పష్టంగా చర్చలు జరిపారు. తప్పులను అంగీకరించి, పరస్పర అవగాహనతో ముందుకు సాగాలని నిర్ణయం తీసుకున్నారు. మనస్పర్థలు కలిగినవారికి హృదయపూర్వక క్షమాపణలు చెబుతున్నాం. భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకుంటాం" అని వివరించారు. మనం కలిసికట్టుగా అభివృద్ధి పథంలో సాగాలి. ఇది సామూహిక ఉత్తరణకు మార్గం" అని స్పష్టంగా తెలిపారు.ఈ సందర్భంగా సరస్వతీ శిశుమందిర్ యాజమాన్యం అధికారిక ప్రకటన విడుదల చేసింది. సమావేశంలో పాల్గొన్నవారు:విద్వాన్ రెడ్డి, సరస్వతి శిశు మందిర్ ప్రాంత సేవ ప్రముఖ విద్యాపీఠం కరస్పాండెంట్ మరియు శిశు మందిర్ కమిటీ సభ్యులు,చింతల హనుమంతరావు,చక్రధర్ రెడ్డి బాలరాజ్,శ్యామ్,జ్ఞానేశ్వర్,కొత్త శ్రీనివాస్,కరుణాకర్ రెడ్డి,కళ్లెం సందీప్ గౌడ్,కిరణ్ యాదవ్,శీలం ఆంజనేయులు,విజయరావు,రాజు రెడ్డి తదితరులు.

# "ప్రజాసేవే శ్వాసగా... శంకర్ సూపర్ పని!"

**"పోరాటాల నుంచి పరిష్కారాల దాకా... శంకర్ నాయకత్వం అద్భుతం!"**

**పాలనలో పరివర్తనకే ప్రతీక... ప్రజల నాయకుడు శంకర్"**

**"ఒక్క మాట ఓటు కాదు... పని చేసి చూపించే శంకర్!"**

**"ప్రతి సమస్యకు పరిష్కారం పేరుగా మారిన ఎమ్మెల్యే శంకర్!"**

రహదారి – రైల్వే గేట్ సమస్యలకు శాశ్వత పరిష్కారాలు, కోట్లాది రూపాయల నిధుల మంజూరు

ప్రజల మధ్య ఉండే నేతగా, నిత్యం అందుబాటులో ఉండే పాలనా శైలితో ఆకట్టుకుంటున్న శంకర్

ప్రతిపక్షంలో పోరాటం %–% అధికారంలో అభివృద్ధిబీ నియోజకవర్గానికి కొత్త దిశ

ప్రజల కోసం రాజకీయంలోకి వచ్చిన శంకర్, వాగ్దానాలపై నిలబడి పనిచేస్తున్న నాయకుడు

## ఒక్కొక సమస్యను పరిశీలించి, శాస్త్రీయంగా పరిష్కరించడంలో ముందున్న ఎమ్మెల్యే

షాద్‌నగర్ టౌన్, మే 24 మన సాక్షి గొంతుక)

ప్రతిపక్షంలో ఉద్యమాలు, అధికారంలో సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్న షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రజల విశ్వాసాన్ని చూరగొంటున్నారు. ప్రజల సమస్యలపై నడిచే నాయకుడిగా ఆయన రాజకీయ రంగంలో తనదైన ముద్రవేశారు.ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను మరిచిపోకుండా, ముఖ్యమైన అంశాల్లో తన ప్రత్యక్ష పాల్గొనివ్వడంతో ప్రజల్లో ఆయనపై నమ్మకం మరింత పెరిగింది. ఇందుకు నిదర్శనంగా షాద్‌నగర్ నుండి అన్నారం చౌరస్తా వరకు రహదారి అభివృద్ధికి సంబంధించి గతంలో తాను చేసిన ఆందోళనలు నిలుస్తాయి. ప్రజా రవాణాకు తీవ్ర ఆటంకంగా మారిన ఆ మార్గాన్ని అధికారంలోకి వచ్చిన వెంటనే అభివృద్ధి పనులు పూర్తి చేసి, ప్రయాణికులకు ఊరట కలిగించారు.అదే విధంగా, అత్యవసర సేవల కోసం వెళ్లే రోగులు, ప్రజలు షాద్‌నగర్ రైల్వే గేట్ వద్ద గడిపే సమయం ఎంతో కీలకమైంది. ఎన్నోమంది విలువైన ప్రాణాలు కోల్పోయిన ఈ సమస్యపై గతంలో చేసిన పోరాటాన్ని కొనసాగిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే శంకర్, రూ.184 కోట్ల నిధులను మంజూరు చేయించడంలో విజయవంతమయ్యారు.ప్రతి సమస్యను శాస్త్రీయంగా, సమగ్రమైన దృష్టితో పరిష్కరించడంలో శంకర్ ముందుంటున్నారు. ప్రజలతో నిత్యం సంబంధాన్ని కొనసాగిస్తూ, అందుబాటులో ఉండే నాయకుడిగా ప్రజలకు మరింత దగ్గరయ్యారు.పాలనలో పారదర్శకత, ప్రజలతో ప్రత్యక్ష సంభాషణ, సమస్యలపై వేగవంతమైన స్పందన వంటి లక్షణాలతో నియోజకవర్గ అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తున్నారు. రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం, ఇటువంటి నాయకులు ఉన్నచోట ప్రజలకు న్యాయం జరిగే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది.

